అభివృద్ధి కార్యక్రమాలపై చైర్మన్ సమీక్ష

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికా రులతో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ సమీక్ష నిర్వహించారు. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం లో ఇంజి నీరింగ్ విభాగంలో అభివృద్ధి పనులపై, హరిత హార కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చ జరిపారు. పను లు ఎక్కడ ఆగొద్దు అని నిధులకు ఏమాత్రం కొరత లేదని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, మాజీ అటవీ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | జూన్ 20, 2024 | www.navatelangana.com

అధికారులు సమయపాలన పాటించాలి

- కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ : కార్యాలయంలో పనిచేసే అధికారులందరూ సమయపాలన పాటించి,సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం (కలెక్టరేట్) లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాల యాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని కలెక్టర్ బీ.విజయేంద్రబోయి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదా యంలోని అన్ని జిల్లా కార్యాలయాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా అయా కార్యాలయాలలో అధికారులు,సిబ్బంది వారికి కేటాయించిన గదులు,వసతులు,తదితర వివ రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటి, రెండవ ఫ్లోర్‌ల లో,గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, కలెక్టరేట్ సేక్షన్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అన్ని కార్యాలయాల లో అనవ సరంగా ఉన్న సామాగ్రిని వెంటనే తీసివేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,డీ.ఆర్.ఓ కేవీ.వీ రవి కుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్ తదితరులు ఉన్నారు.

ఏ నిమిషానికి ఏమి జరుగునో ..

- పట్టు కోల్పోతున్న బీఆర్ఎస్
- చేరికకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని బండ్లపై ప్రచారం
- హుటాహుటీన ఎమ్మెల్యే బండ్ల హైదరాబాద్లో ప్రెస్ మీట్
- బీఆర్ఎస్ లోనే ఉంటా..
- వరస అపజయాలతో.. బీఆర్ఎస్‌లో ఆందోళనలు

నవ తెలంగాణ - మహ బూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హుటాహుటీన హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నేను పార్టీ మారడం లేదని తేల్చి చెప్పారు . వరుస అపజయాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న బీఆర్ ఎస్ కు గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారన ప్రచారం మింగుడు పడటంలేదు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చెరుతున్నారని గత రెండు, మూడు రోజులుగా గద్వాల సోషల్ మీడియాలో పుకార్లు షికార్లు జరుగుతున్న విషయం తెలిసిందే .ఈ నేపథ్యంలోనే బుధవారం ఎమ్మెల్యే హైదరాబాద్ వెళ్లడంపై మళ్లి గద్వాలలో సర్వత్ర ఉత్కంఠకు దారి తీసింది.. విశ్వసనీయ సమాచారం మేరకు నేడు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాత్రి 7గంటలకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది..దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఎలా ఉన్నప్ప టికీ అసలు బి ఆర్ ఎస్ లో ఏం జరుగుతుంది. అధిష్టానం గెలుపో టములపై ఎటువంటి సమీక్ష నిర్వహించారు. అనే అంశాలు ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మొదట మహ బూబ్‌నగర్ లో ఎమ్మెల్సీ ఎన్నికలతో శంఖారావం పూరించినట్లు అయింది. ఈ ఏడాది మొట్టమొదటిసారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలకు గాను గద్వాల అలంపూర్ మినహా 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం సాధించింది. వేనువెంటనే పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాలకు కాంగ్రెస్ ,బీ ఆర్ ఎస్ , బీజేపీ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సీడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్రారెడ్డిపై 4500 స్వల్ప ఓట్లతో గెలుపొందారు. ఈ రెండు నియోజక వర్గాలలో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. వరస ఓటమి లతో బీఆర్ఎస్ సమీక్ష సమావేశాల నిర్వహించి ఎక్కడ లోపం జరిగిందో తేల్చలేకపోతున్నారు. అధిష్టానం నుంచి సైతం నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చూపడం లేదు. అందుకే కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ శ్రేణులు చూస్తున్నారు. ఇప్పటికే ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ లోకి చేరగా ఇప్పుడు ఎమ్మెల్యేల వంతు అయింది. కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరుతున్నారనే ప్రచారాన్ని తిప్పి కొట్టినా అదును చూసి పార్టీ మారుతారని ప్రచారం ఉంది. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సైతం పార్టీ మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పార్టీ శ్రేణులు నిర్వీర్యం ..

స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యేలు తీసుకుంటున్న నిర్ణయాలు వ్యవహరిస్తున్న తీరు చూసి బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యేలు ఎవరు చిత్తశుద్ధితో పనిచేయ లేదని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్కు వ్యతిరే కతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో నాయ కులు ఘోరంగా విఫలమయ్యారు. శాసనసభ ఎన్నికలు జరిగిన వెంటనే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్న హామీ విస్మరించారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైంది. తెలంగాణ ఉద్యమ పార్టీ పది సంవత్సరాలు ఈ రాష్ట్రం లో సంక్షేమ పథకాల అమలు చేసి దేశంలోనే ముందువస్థలో నిలబెట్టామన్న పాలకులు మొన్న జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయమూ చవి చూశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు మాట ఏమో కానీ ఉన్న నాయకులను నిలబెట్టుకోవడం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది.

చివరి శ్వాసవరకు పార్టీలోనే ఉంటా ..



ఇటీవల సోషల్ మీడి యాలో నేను పార్టీ మారు తానన్న వార్తలు రావడం బాధాకరం. నా రాజకీయ జీవితమంతా బీఆర్ఎస్ లోనే ఉంటుంది. చివరి శ్వాసవరకు ప్రజాసేవ కోసం పనిచేస్తాను. మీడియాలో వస్తున్న వార్తలను చూసి ఎవరు కూడా ఆందోళన చెందవద్దు. ప్రజల అదృష్టం లేకుండా నేను పార్టీ మారే ముచ్చటే లేదు.

- బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే .

కార్మిక సమస్యల .. పరిష్కారం కోసం పోరాడుదాం : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం సీఐటీయూ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యాలయంలో ద్విప్లా నాయకు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే పోరాటమే మార్గమని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది తొమ్మిది నెలలుగా జీతాలు బకాయిలు ఉన్నాయని, రెక్కాడితే డొక్కాడని కష్ట జీవులకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. వీవో ఏలకు మే నెల జీతం బకాయి ఉందని. ఫీల్డ్ అసిస్టెంట్ ల పైన పని భారం పెంచిందన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వ హామీని నిలుపుకోపోతే ఉధృతంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, క్లైములు మంజూరులో ఫైలవీ కారుల వల్ల లబ్ధిదారులు నష్టాల పాలవుతున్నారని, ప్రమాద బీమా ను రూ.6,30,000 నుంచి రూ.10 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు. సాధారణ మరణానికి ఇచ్చే లక్ష 30 వేలను రెండు లక్షలకు పెంచాలని, రూ.30 వేల పెళ్ళికానుక , రూ.30 వేలను డెలివరీ కానుక లక్ష రూపాయలకు పెంచాలన్నారు. పెండింగ్ క్లైములన్నిటిని సత్వరమే పూర్తిచేయాలని, జిల్లా లేబర్ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని కోరారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు రూ.26 వేలకు పెంచాలని. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, వేణుగోపాల్ ,రాజ్కుమార్ ,గోనెల రాములు, వరదగాలన్న, , చంద్రకాంత్ , వసి యా బేగం, నారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్ ,పడాల వెంకటయ్య ,బాల నాగయ్య ,వెంకటేష్, ఎర్ర నరసింహ , సాగర్, కృష్ణ ,నాగమణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు

బాధ్యతతో పనిచేయాలి..

- సమయపాలన పాటించనిఉపాధ్యాయులపై చర్యలు తప్పవు
- మండల విద్యాధికారి మంజుల దేవి

నవ తెలంగాణ - మిడ్జిల్



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బరువు అనుకోకుండా బాధ్యతతో పనిచేయాలని , సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని మండల విద్యాధికారి మంజుల దేవి అన్నారు. పంతుళ్లు రారు.. పాఠాలు చెప్పారు అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్త ప్రచారణ చేయడంతో బుధవారం మండలంలోని మండల విద్యాధికారి మంజుల దేవి, ఎంఎన్ఓ వెంకటయ్య, యూపీఎస్ పాఠశాల వేముల, ,తండా తుల్జా నాయక్ తండ, గుళ్లోని కుంట, ఆకస్మికి తనిఖీ నిర్వహించారు. పాఠశాల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న తుల్జా నాయక్ తండలో పాఠశాల తెరువకపోవడంతో ఉపాధ్యాయురాలు తీరుపై మండల విద్యాధి కారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంటే ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించకుంట ఏమిటని ప్రశ్నించారు. వేల రూపాయలు జీతాలు తీసుకొని పాఠశాలకు రాని ఉపాధ్యాయులపై శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల హాజర పట్టికలను ఉపాధ్యా యుల రికార్డులను పరిశీలించారు. ఫోటో రైట్ అప్ తుల్జా నాయక్ తండాలో పాఠశాలను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి మంజుల దేవి. పాఠశాల ఇలా ఉంటే విద్యార్థులు ఎలా వస్తారు ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

సికిల్ సెల్ అనిమియా.. వ్యాధిపట్ల జాగ్రత్తలు పాటించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు



మహబూబ్ నగర్ : సికిల్ సెల్ అనీ మియా వ్యాధి వచ్చిన వారికి చికిత్సతో పాటుగా, వ్యాధి రాకుండా ఉండేం దుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ అద నపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ నందు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్ అధ్యక్షతన అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ లు పాల్గొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ వ్యాధి రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తలుగా పొగ తాగడం, తంబాకు వేసు కోవడం , మత్తు పదార్థాలు తీసుకోకుండా రక్తహీనతను అధిగమించడానికి కావలసిన ఆకుకూరలు కూర గాయలు పండ్లు వంటివి తీసుకో వాలని సూచించారు . జిల్లాలోని కార్యక్ర మాల ద్వారా 1441 మంది చెంచు వాళ్లను గుర్తిం చడం జరిగినదని, వీరిలో 40 సంవత్సరముల లోపు ఉన్న 640 మందికి ఈ సికిల్ సెల్ అనీమియా కు సంబంధించిన రక్తపరీక్షలు చేయడం జరిగినది ఇం దులో నలుగురికి క్యారియర్ గా ఉన్నట్లు నిర్ధారించడం జరిగి ందని, మిగతా గిరిజనులకు ఈ వ్యాధి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ మాట్లాడుతూ ఈ వ్యాధి వచ్చిన వారు,

వ్యాధి వచ్చిన వాళ్ళని వివాహం చేసు కుంటే భవిష్యత్తులో పుట్టబోయే పిల్లలకు కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా వ్యాధి వచ్చిన వాళ్ళు వ్యాధి రాని వాళ్ళని వివాహం చేసుకుంటే 50 శాతం పిల్లలకి వ్యాధి వచ్చే అవకాశాలు కలవు కావున వీటిపై అవగాహన పెంచుకొని జాగ్ర త్తగా ఉండాలని సూచి ంచారు ఈ సందర్భంగా చత్రు నాయక్ ప్రభుత్వం గిరిజనుల కోసం ఎన్నో మంచి మంచి పథకాలు కార్యక్ర మాలు తీసుకుందని వీటినంత సద్విని యోగం చేసుకొని ఎద గాలని సూచించారు ఈ కార్యక్ర మంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సం ధ్యా కిరణ్మయి, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ రఫీ, డాక్టర్ తిరుపతిరావు, ఈ కార్యక్రమం పరిశీలనకు సునీత అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి గిరిజన ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీర్ల పండుగను .. తెలంగాణ సామూస్కృతిక పండుగల జాబితాలో చేర్చాలి

- పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీర్ల పండుగలు తెలంగాణ సాంస్కృతిక పండుగల జాబితాలో చేర్చాలని పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు ఎం. ఏ రహీం సిక్స్ అన్నారు. బుధ వారం తెలంగాణ చౌరస్తాలో పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహి ంచి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లేం దుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన మొహర్రం పీర్ల పండుగను కుల మతాల కతీతంగా ఘనంగా నిర్వహించుకోవడం గతంలో జరిగేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పీర్ల పండుగ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగమైందన్న విషయం కూడా అందరికీ తెలుసునని వారు గుర్తు చేశారు. ఇటువంటి పీర్ల పండుగను తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు ఆవేదన వెలి బుచ్చారు. అనేక గ్రామాలలో పీర్ల పండుగ నిర్వహ ణకు నిజాం ప్రభుత్వం మాన్యాలను కేటాయించినట్లు వారు తెలిపారు. అటువంటి భూములు అన్యా క్రాంతమై ఆక్రమాలకు గురైన ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. 1969 తొలి దశ తెలం గాణ ఉద్యమం తర్వాత సమైక్యాంధ్ర పాలకులు పీర్ల పండుగను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక అంశాలను అన్నిటిని విధ్వంసం చేయడంలో భాగంగానే పీర్ల పండుగ కూడా ఆంధ్ర పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాకైనా పీర్ల పండుగ వైభవం వస్తదని ఆశించినామని కానీ కేసీఆర్ పాల నలో నిర్లక్ష్యం ఎదురైందని వాపోయారు. తెలం గాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ నాయ కత్వ ంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని , గత పాలకులు నిర్లక్ష్యం చేసిన తెలం గాణ సాముస్కృతిక అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్జీవంప చేస్తారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా పీర్ల పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర సాంస్కృతిక పండుగలు జాబితాలో చేర్చాలని కోరారు. పీర్ల పండుగ నిర్వహణకు ప్రభుత్వం గ్రాంట్ రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పీర్లకు సంబంధించిన మాన్యాలను భూములను అన్యాక్రాంతమైన వాటన్ని టిని స్వాధీన పరుచుకొని పీర్ల పండుగ అభివృద్ధికి ఉపయోగపడేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు ఎం ఏ రహీం సిక్స్ నిజా మీరు మహివాలి ఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జీ ఘటన ముదిరాజ్, ఎండీ సమీర్ మియా, అశోక్ గౌడ్,ఎండీ మౌలానా, సున్నపు అనుమప్ప, బాబు రావు, ఎడ్ల భాస్కరు, డీ. నరసిం హులు, రఘు, మహిపాల్ నరేష్, మౌలాలీ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో .. ఫీజుల మోత

నవతెలంగాణ - బాలానగర్



రోజురోజుకు ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొస్తూ చదివేది తక్కువ ఫీజులు ఎక్కువ ప్రైవేట్ పాఠశాలల వైనం. బాలానగర్ మండల కేంద్రంలో మాంటి స్టోరీ. ప్రేమ్ నారాయణ. గీతాంజలి. రవీంద్ర భారతి. సంవత్సరానికి పాఠశాలలో వెయ్యి రూపాయల చొప్పున పెంచుతూ పేరెంట్స్ వద్ద అడ్మిషన్ ఫీజు నోటి పుస్తకాలు. పాఠ్యపుస్తకాలు. యూ నిఫారం, షూస్, టై, బెల్టులు, రూపంతో విద్య పేరు మీద నడ్డి పేరెంట్స్ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. బాత్రూములు సక్రమంగా లేవు ఫ్యాన్లు లేవు. ఆట స్థలం లేదు అంతంత మాత్రాన్ని రవాణా వ్యవస్థ విద్య ఒక వ్యాపారం లాగా తయారవుతోంది. ప్రభుత్వ పాఠశాలలో ఉపా ధ్యాయులు సక్రమంగా రాక పోవడం విద్య నేర్పకపోవడంతో తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తుంటే ఇలా జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా కంకర కుప్పలు దర్శనమి స్తున్నాయి. ఇప్పటికైనా ప్రభు త్వం ప్రైవేట్ పాఠశాలల పైన నిఘా ఏర్పాటు చేయాల్సిన అవ సరం స్థానికులు అంటున్నారు.

ప్రజలను ఏకం చేసేందుకు భారత్ జోడోయాత్ర

- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మది నాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4వేల కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టి ప్రజాసమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ పోరా టపటిమ పట్ల యావత్ భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా చర్చించు కుంటున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మాకెంతో గర్వంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయంగా పనిచే స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు రంగారావు, ఎస్.వెంకటేశ్, సీజే బెనహర్, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, జహీర్ అఖ్తర్, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, అజ్మత్ అలీ, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తదితరులు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

బోయపల్లిలో.. రక్తదాన శిబిరం



ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో స్థానిక బోయపల్లి 16వ వార్డ్ లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.శిబిరాన్ని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మె ల్యే జీ. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గత నాలుగు సంవత్సరాల నుంచి అబ్దుల్ హక్ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నందుకు వారికి, వారి సహ చరు లను అభినందించారు. ఈ సంద ర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ శిబిర ంలో 54 మందితో రక్తదానం చేశారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వల్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖద్రి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఫయా జ్, మల్లు నర్సింహారెడ్డి , చంద్రశేఖర్ , అజ్మత్ అలీ, కౌన్సిలర్లు మోతిలాల్, జే. నర్సిములు శరత్ చంద్ర కుమార్ , కావలి చందు, రవి ,వెంకటయ్య, అన్వార్, షకీల్,ఆమెర్,సల్మాన్, రవి, ఇమ్రాన్,రఫీక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOB NAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO:02 OF 2023

BETWEEN:
M/S.NEESTHAM CHITS (P) LTD., MAHABOOBNAGAR BRANCH., Represented by its Authorised Signatory Senior Manager Sri. V.Pandu, MBAS-28/16 ...DISPUTANT

AND

1.Vamshi Krishna Chithakayala, S/o.Venkat Ramulu, aged 27yrs, R/o.H.No.10-2-108, Arab Galli, Mahaboobnagar-509001.
2.C.Venkat Ramulu, S/o. Narayana, aged 57yrs, R/o.H.No. 1-3-75/26/A, Rajendranagar, Mahaboobnagar-509001, Occ: Conductor, Staff No.200701, O/o. TSRTC Mahaboobnagar Depot, Mahaboobnagar-509001.
3.Satyanarayana Vimmigari, S/o. Chukkanna, aged 58yrs, R/o.H.No. 1-3-75/31/5, Rajendsranagar, Mahaboobnagar-509001., Occ: Driver, Staff No.150288, O/o. TSRTC Mahaboobnagar Depot, Mahaboobnagar-509001. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.49,700-00 the same is posted to **Date: 06-07-2024** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Mahaboobnagar District, H.No.7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: Dist Registration Office.**at 11-30.A.M.**, If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-cum-JUDICIAL MAGISTRATE OFFIRSTCLASS, AT: AMANGAL O.S.NO.1185 OF 2022

BETWEEN:
MEGAVATH DWALI And another ...PLAINTIFFS

AND

SAPAVATH BALU And others ...DEFENDANTS

To
1.SAPAVATU BALU, S/o Devuja, Aged about 33yrs, Occ:Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar District.
2.SAPAVATU PANDU, S/o Devuja, Aged about 43yrs, Occ:Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar District.
3.SAPAVATU RAVINDER, S/o Mamnya, Aged about 43yrs, Occ: Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar Dist
4.SAPAVATU NARENDER, S/o Mamnya, Aged about 33yrs, Occ: Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar Dist
5.SAPAVATU SHANKER, S/o Devuja, Aged about 38yrs, Occ: Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar Dist
6.SAPAVATU BANSILAL, S/o Mamnya, Aged about 38yrs, Occ: Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar Dist
7.SAPAVATU GANESH, S/o Devuja, Aged about 35yrs, Occ: Agriculture, R/o Kadthal Village and Mandal, Mahaboobnagar Dist
8.KORRA BOJYA, S/o Gunya, Aged about 68yrs, Occ:Agriculture, R/o Misigandi Village, Kadthal Mandal, Mahaboobnagar Dist
9.KORRA SARIRAM, S/o Lakya, Aged about 68 yrs,Occ:Agriculture, R/o Misigandi Village, Kadthal Mandal, Mahaboobnagar Dist

NOTICE

The Plaintiffs had filed the above Suit for Perpetual Injunction against the Defendantswhichincludes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 02.07.2024 at 10.30 a.m.** and thereforeyou may appear before this Hon'ble Court either personally or through your authorizedcounsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
ALLURI RAGHU
RAMA AURAVA, Advocate, Hyderabad.

పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

నూతనంగా జీహెచ్ఎంగా పదోన్నతులు పొందిన 45 మంది ప్రధానోపాధ్యాయులను టీఎస్ జీహెచ్ఎంఏ వనపర్తి శాఖ తరపున ఆత్మీయ సన్మానం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజులు హాజరై వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జీహెచ్ఎంఏ వనపర్తి అధ్యక్షులు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి గణేష్ కుమార్, డీసీఈబీ సెక్రటరీ చంద్రశేఖర్, కోశాధికారి శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, గజత్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెలాఖరు వరకు పనులు పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి రూరల్

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఈనెల చివరి నాటికి పూర్తి కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీల ద్వారా పనులు చేయిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జూన్ మాసం చివరికల్లా అన్ని పాఠశాలల పనులు పూర్తి కావాలని, ఇంకా పనులు ప్రారంభం కాకుండా ఒక పాఠశాల మిగిలి ఉండకూడదన్నారు. కార్యనిర్వాక ఇంజనీర్లు డీఈలు తరచుగా పాఠశాలలు సందర్శించి పనుల్లో వేగం పెంచాలని నాణ్యతలో రాజీ పడేదే లేదని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సీపీఓ చంద్రశేఖర రాజు, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, పంచాయత్ రాజ్, డీఈలు, ఏఈలు, తదితరులు ఉన్నారు.



హామీలను అమలు చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్

నవ తెలంగాణ - పానగల్

గిరిజనకు ఇచ్చిన హామీలు అమ్ములు చేయాలని జీవో నెంబర్ 33 ప్రకారం 10శాతం రిజర్వేషన్లు అన్నిరంగంలో వర్తింపుచేయాలని తెలంగాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తల సమావేశం తెల్లరాళ్లపల్లి తండా బాబు అధ్యక్షతన సమావేశం ఈ సందర్భంగా తెలంగాణ సంఘం ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజల్లకి ఇచ్చిన హామీని అమలు చేసి గిరిజల్లకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చేయాలని పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి గిరిజన కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన రుణాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గుడుంబా తయారు చేసే గిరిజనులకు ప్రత్యేకంగా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలు నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలోని సుభాష్ చౌరస్తా నుండి పీజేపీ కెనాల్ వరకు రోడ్డు విస్తరణ చేసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, షకీలా, వినయ్ బుధవారం పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణ పనులతో పాదాచారులు, వాహదారులు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. పెద్దవాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉండటం వలన రోడ్డుమీద పెద్ద గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు కారణమవుతున్నాయని వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగలేక వర్షపు నీరు డ్రైనేజ్ నుంచి వచ్చి మురుగునీరు రోడ్లపై రావడంతో ద్విచక్ర వాహనదారులకు కింద పడడం అనేక ప్రమాదం జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించి వర్షాకాలం వరకు టీయూఎఫ్ ఐడీసీ నిధుల ద్వారా మంజూరు చేసి రోడ్డు విస్తరణ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

ఉపాధి గలవి ఒకేషనల్ కోర్సులు

- ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్, ఎండీ.షబ్బీర్



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని అమరచింత రోడ్డు నందు గల శ్రీ ప్రతిభ ఒకేషనల్ పారామెడికల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి షబ్బీర్ బుధవారం మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధి గల కోర్సులు ఒకేషనల్ కోర్సులు గా పేర్కొన్నారు. ప్రతిభ కళాశాల విద్యార్థులు జిల్లాలో మొదటి ర్యాంకు రావడం జరిగిందని ఎం.లక్ష్మి ఎంపీహెచ్‌డబ్ల్యు కోర్సు నందు 480/500 మార్కులు తెచ్చుకుని జిల్లా టాపర్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మల్టీపర్పస్ హెల్త్ పర్పస్ రెండవ సంవత్సరం నందు 40 మంది విద్యార్థులకు 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని, 2024 ఇంటర్ ఫలితాలలో జిల్లా నెంబర్ వన్‌గా పేరుగాంచినదని, రికార్డ్ సృష్టించాలన్న, ఆ రికార్డు అధిగమించాలన్న శ్రీ ప్రతిభకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు త్వరగా స్థిర పడటానికి వృత్తి విద్య కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. పారామెడికల్ కోర్సులు చేసిన అనంతరం అప్రెంటిస్ సౌకర్యం కలదని ఆయన తెలిపారు. కళాశాల యందు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



నవ తెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని సీడీపీఓ కార్యాలయం నందు బుధవారం ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని మొత్తం మూడు రోజులు కొనసాగనున్న ఇట్టి శిక్షణకు మూడు బ్యాచ్‌లుగా చేసి, మొదటి బ్యాచ్ నందు 35మందికి బుధవారం అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య నూతన కరికులం (నూతన పాఠ్య ప్రణాళికలపై) శిక్షణ నిర్వహించినట్లు, సీడీపీఓ భారతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ అంగన్వాడీ కేంద్రాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటి శిక్షణ మూడు రోజులపాటు కొనసాగునుందని ఆమె తెలిపారు.

కొనసాగుతున్న నల్ల కలెక్షన్ల సర్వే

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ ద్వారా వివిధ గ్రామాలలో ఉన్న ఇళ్లకు గల నల్లాలపై సర్వే కొనసాగుతున్నట్లు మండల పంచాయతీ అధికారి నర్సింగరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 47,707 ఇంటి కనెక్షన్లు ఉన్నట్లు, వాటిలో 3,297 నీటి కలెక్షన్ల సర్వే చేసి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తంగా 70.04 శాతం పూర్తయి జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

చదువులో ఉత్తమ పలితాలు రాణించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి రూరల్ / మదనాపురం

గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం నాడు గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేరు పదో తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలకు విబిపి సంస్థ తరపున 5 వేల నగదు బహుమతి 20వేల ఫిక్స్ డిపాజిట్లను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేసి పాఠశాలలకు గ్రామపంచాయతీకి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాట్లాడు తూ బాలికలను ఉన్నత విద్య నభ్యసించే దిశగా ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. పేదరికం అక్షరాస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని పేదరికం అక్షరాస్యత ద్వారా నిర్మూలించగలమని బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. కష్టపడి చదువుతే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చినని పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్‌లో టాపర్స్‌గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈనాడు వనపర్తిలో అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి. కానీ ఒక వెటర్నరీకి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు. కాబట్టి వెటర్నరీ కాలేజ్ తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యలో ఇంకా ఈ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మన ప్రభుత్వం టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకొని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. తద్వారా 30లక్షల ఉద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్న హజారే వంటి వారి స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీబీపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వీబీపీ సంస్థ ఎన్నో ఏళ్ల నుంచి జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందనిన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, రాబోయే రోజులలో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నాగేష్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదన్నారు. ఆదిశేక వీబీపీ సంస్థ బాలికల విద్యను ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, వీబీపీ సంస్థ ఈడీ నాగేంద్ర స్వామి, డీఈఓ గోవిందరాజులు, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ, కదిరి రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



నీటి పరీక్ష పై సీబీఐచే విచారణ జరపాలి : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ - ఆత్మకూరు

నీట్-2024 ప్రవేశ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, నీట్ ప్రవేశ పరీక్షలు మళ్ళీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అక్బర్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు జుబేర్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం పలు ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలో నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకులతో కలిసి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 14 విడుదల కావాల్సి ఉండగా 10 ముందుగానే ఎన్నికల ఫలితాల విడుదల రోజు చేయడం వెనుక ఉన్న కారణాలపై తమకు అనుమానాలున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ఒక సమాధానానికి 4 మార్కులు, ఒక తప్పు సమాధానానికి 4 మార్కులతో పాటు ఒక్క మార్కు నెగటివ్ ఉంటుంది. కానీ ఇందులో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయని కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడుగుతుంటే యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామంటూ దాటివేసే ధోరణిలో ఉందని ఆరోపించారు. గ్రేస్ మార్కులు కలపాలనె నిబంధనల్లో లేకున్న ఎలా కలిపారో చెప్పాలని ప్రశ్నించారు. పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో రాసిన విద్యార్థిలకు వరుసగా ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపుతుందన్నారు. ఒకపక్క ప్రవేశ పరీక్ష పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టకుండా, విద్యార్థులకు అన్యాయం చేస్తుందని, అలాగే కొన్ని చోట్ల జరిగిన మాల్ ప్రాక్టీస్ వలన చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. 2024 నీట్ పరీక్షల్లో జరిగిన స్కామ్ బయపడాలంటే సిబిఐ విచారణ చేపట్టాలని, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజిపై నరేంద్రమోదీ బాధ్యత వహించి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయిలలో జరిగే ప్రవేశ పరీక్షలలో అవినీతి జరుగుతుందని, ఈ అవినీతిని అరికట్టాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఒకటే పరీక్ష ఉండటం వలన అవినీతిని అరికట్టవచ్చనే ఉద్దేశంతో చేపట్టిన నీట్ యూజీ పరీక్షలలో సైతం అవినీతి, అక్రమాలు జరగడం ప్రభుత్వల చేతకానితనానికి నిదర్శనమని, అలాగే నీట్ ప్రవేశ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్ లలో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాది రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి హాజరై అభిమానులు అందరితో కలిసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ బాగుంటేనే దేశం బాగుంటుందని అందరిని ఒక తాటిపైకి తెచ్చి రాజ్యాంగాన్ని కాపాడడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరుడని దేశ సంపద పేద ప్రజలకు పెంచాలని అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు, రాహుల్ రాబోయే కాలానికి ప్రధాన మంత్రిని కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కృషి చేసిన వ్యక్తి అయనవి కొన్ని కారణాల వల్ల బీజేపీ ప్రభుత్వం కూటమి సహాయంతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తాడని, అలాంటి నాయకుడి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న వారు పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పీసీసీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, లక్కాకుల సతీష్, కౌన్సిలర్స్ కో-ఆప్షన్ మెంబర్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వికలాంగుల మసకార నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు : దేశానికి కాంగ్రెస్ నేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పెబ్బేరు మండల కేంద్రంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుభాష్ చౌరస్తా నందు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సాగర్, సురేందర్ గౌడ్, భాను ప్రకాశ్ రెడ్డి, రామన్ గౌడ్, రామ్‌రెడ్డి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

'సురక్షిత నీరు అందించడమే లక్ష్యం'



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా మిషన్ భగీరథ యాప్ సర్వేను పక్కగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట, కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి మిషన్ భగీరథ సర్వే స్థితిగతులను సిబ్బంది ద్వారా ఆయన అడిగి తెలుసుకున్నారు. సంకిరెడ్డిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ సర్వే చేసే ప్రక్రియను స్వయంగా దగ్గరుండి ఆయన పర్యవేక్షించారు. గ్రామంలో క్రమం తప్పకుండా నీరు సరఫరా అయితున్నా యో లేదో అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ట్యాంకుల ను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు. మిషన్ భగీరథ సర్వేను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలించారు. సంకిరెడ్డిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఏమేమి పనులు చేశారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని కనీస సౌకర్యాలు తాగునీరు, మరుగుదొడ్లు పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పిల్లల కోసం క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, ఎంపీడీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురంలో 8వ వార్డుకు చెందిన జక్కుల మన్నెంకొండ మరణించిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డికి సమాచారం తెలుపగా మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, కుమ్మల రాములు, బాలస్వామి, వెల్డింగ్ నరసింహ, శాంతన్న, మాజీ ఎంపీటీసీ శివ, జి.రాములు, రమేష్, సురేష్ అందరూ కలిసి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- పెబ్బేరు

ఈనెల 21న (శుక్రవారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు చెల్లించాలి

వీపనగండ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్ డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు 6 వారాలైన డబ్బులు, హరితహారంలో పని చేసే వాచర్లకు డబ్బులు రాలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు చెల్లించి, కూలీలకు అవసరమయ్యే పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో కూలీల సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



బీటీ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాలదిన్నె నుంచి రంగవరం, గోవర్ధనగిరి నుంచి రంగవరం, గోవర్ధనగిరి నుంచి గోపాల్ దిన్నె గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు అప్పట్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి అసంపూర్తిగా పనులు చేపట్టడం వల్ల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కోట్ల రూపాయలు టెండర్ల పిలిచి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వలన పనులు సకాలంలో చేయకపోవడం మధ్యలో వదిలేయడం వలన గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అరోపిస్తున్నారు. గోపాల్ దిన్నె నుంచి రంగంవరం వరకు మట్టి రోడ్డు వేసి అక్కడక్కడ కల్వర్టులు వేసి వదిలేయడం జరిగింది. గోవర్ధన్‌గిరి క్రాస్ రోడ్ నుంచి గోపాల్ దిన్నె వరకు మట్టి రోడ్డు వేసి కొంత సీసీ రోడ్డు వేసి మధ్యలో వదిలేయడం జరిగింది. గోవర్ధనగిరి నుంచి జూరాల ప్రధాన కాల్వ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేసే మధ్యలో వదిలేశారు. జూరాల కాలువ నుంచి రంగవరం క్రాస్ రోడ్ వరకు మట్టి రోడ్డు వేసి మధ్యలో వదిలి వేయడం జరిగింది. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి అసంపూర్తి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేపట్టాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 2021 జూన్ నుండి 30శాతం పెంచిన జీతాలు ఇవ్వాలని, కార్మికులకు పీఎఫ్ సమగ్రంగా అమలు చేయాలని, కార్మికులందరికీ ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, డ్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సి.రాజు, రాష్ట్ర నాయకులు హనుమంతు, పట్టణ కమిటీ సభ్యులు మాక్బుల్, సతీష్, దశరథ్, కమల, లక్ష్మీ సత్యమ్మ, అంజలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'తొమ్మిదో వార్డును సుందరంగా తీర్చిదిద్దాం'

కొల్లాపూర్ : తొమ్మిదో వార్డులో నెలకొన్న మిషన్ భగీరథ త్రాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని 9వ వార్డు కౌన్సిలర్ నయూం మున్సిపల్ చైర్మన్ రమ్యా నాగరాజుని కోరారు. బుధవారం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై మొదటిసారి 9వ వార్డులో పర్యటించిన వారిని ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం వార్డులో ఆరిఫ్, నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటిస్తూ వార్డులోని పలు సమస్యలను గుర్తించి రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో తొమ్మిదో వార్డుని అభివృద్ధి పరిచి సుందరవణంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని కౌన్సిలర్ నయూం తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జూన్ 20, 2024 | www.navatelangana.com



ప్రభుత్వ బడులపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పేద విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే విధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిరాం కాలనీలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బడిబాట ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం బాలుర హైస్కూల్‌కు రూ.70 లక్షలతో మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల శాతం పెంపొందించాలనీ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటేష్ తన కుమారుడుని ప్రభుత్వ హైస్కూల్లో ఆరో తరగతిలో చేర్పించడం చాలా సంతోషమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాల భవన పునర్నిర్మాణానికి రూ.2వేల కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఒకే ఉపాధ్యాయులన్న బడులు మూసివేయొద్దని ప్రభుత్వం నిర్ణయించిందనీ, అందుకు గాను 11వేల పోస్టులతో మెగా డీఎస్సీకి ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరలో విద్య కమిషన్, వ్యవసాయ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపిల్లలకు అండ



నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో పలు కార్యక్రమాలల్లో పాల్గొన్న మండల జడ్పీటీసీ కేవీఎస్.రెడ్డి మండల తహశీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు 7 మంది లబ్ధిదారులకు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బాలుర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవచ్చున్నారు. ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తే ఫీజుల దోపిడీ తప్ప ఏమి ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారు. కావున ప్రభుత్వ పాఠశాలకి తమ విద్యార్థులను పంపించాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పండిత్ రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ రమేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ చారి, డీటీ వెంకటరమణ, జనార్దన్, మండల నాయకులు మధుకర్ రెడ్డి, తిరుమలయ్య రాజు, గఫూర్, శివశంకర్, శివుడు, జంగయ్య, గెల్వయ్య రావ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంని కలిసిన కల్వకుర్తి ఎమ్మెల్యే

నవతెలంగాణ -కల్వకుర్తి



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎంకు వివరించారు. నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ మంజూరు చేయడం పట్ల ఆయన సీఎంకు అభినందనలు తెలిపారు. 100 ఎకరాల స్థలం సేకరించాలని రెవెన్యూ అధికారులకు వివరించినట్లు ఎమ్మెల్యే సీఎంకు తెలిపారు. త్వరితగతిన స్థల సేకరణ చేపట్టి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి తగిన చర్య లు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి దాదాపు 250 కోట్ల నిధులు అవసరం ఉందని సీఎంకు వివరించారు. వాటికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఇందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ తాండ్ర సాయిరెడ్డి, ముఖ్య నాయకులు ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈపీఎఫ్‌తో పాటు ఈఎస్ఐ సౌకర్యం తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, శంకర్, మైసమ్మ, అర్జున్, మల్లేష్, కృష్ణయ్య, వెంకటమ్మ, బాలయ్య, పరశురాములు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల వారికి ఉచితంగా నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్

నవతెలంగాణ-అచ్చంపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉచితంగా నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను నిర్వహిస్తున్నామని గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి వనజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌలిదొడ్డి, చిలుకూరు, నార్సింగ్, మహేంద్ర హిల్స్‌లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల బాల, బాలికలు ఇంటర్ ఉత్తీర్ణత సాధించి నీట్ పరీక్షకు హాజరైన వారు **www.tgswreis.telangana.gov.in** వెబ్‌సైట్‌లో రూ.200 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- **మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి.**

నవతెలంగాణ - ఊరుకొండ

పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ముందుకు సాగుతున్నారని. కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే కృష్ణయ్య(45) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి రూ.5వేలు, మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి రూ.2వేలు మొత్తం రూ.7వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, చిన్న వెంకటయ్య, లక్ష్మయ్య, ఇదమయ్య, గేల్వయ్య, నర్సింహా, జంగయ్య, శేఖర్, మహేష్, బాలకిష్టయ్య కుమార్, రాజు, కృష్ణయ్య, జంగయ్య అంజయ్య, లింగమయ్య, మహేష్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయం

- **సీజ్ చేసిన మండల విద్యాధికారి రామారావు**

నవతెలంగాణ-అచ్చంపేట



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్, టై, బెల్టులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు మీడియాకు, విద్యాశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. శ్రీ చైతన్య పాఠశాల సమీపంలోని ఓ ఇంట్లో పాఠశాలకు సంబంధించిన మెటీరియల్ నిబంధనలకు ఉచితంగా విక్రయిస్తున్నారు. మండల విద్యాధికారి రామారావు ఆ ఇంటిని పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే అన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించామని ఎవరూ అనుమతి లేకుండా పాఠశాలలకు సంబంధించిన యూనిఫార్మ్, బుక్స్ అమ్మకూడదని సూచించామన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా బుధవారం చైతన్య పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాలు విక్రయించడం సరైంది కాదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫామ్‌లు ఉన్న ఇంటిని సీజ్ చేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

పట్టపగలే గ్రామాల్లో చోరీలు

- **బంగారు, వెండి, నగదు అపహరణ**
- **ఆందోళనలో ఆయా గ్రామాల ప్రజలు**

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో పట్టపగలే దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. దొంగతనాలకు దుండగులు మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళలో ఇంట్లోకి దూరి బంగారు, వెండి, నగదును దోచుకుంటున్నారు. గతంలో కూడా పెంట్లవెల్లి మండలంలో మోటార్ సైకిళ్ళు, రద్దీగా ఉండే ప్రదేశాలలో వృద్ధుల దగ్గర ఉన్నటువంటి బంగారం, వెండి, నగదులను దోచుకొని వెళ్లేవారు ఇలా చాలా సమస్యలు పోలీసుల దృష్టికి వెళ్లడం ద్వారా మండల ప్రాంత ప్రజలకు కెమెరాలపై అవగాహన కల్పించి కొంత విరాళంగా సేకరించి పోలీస్ యంత్రాంగం, గ్రామ నాయకుల సహకారంతో పెంట్లవెల్లిలో దాదాపు ఆరు లక్షల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలకు కాస్త ఆనకట్టు వేసినట్లయ్యింది. ఈ సమస్యలు



ఇప్పుడు గ్రామాలలో కూడా కనిపిస్తున్నాయి. మాధవస్వామి నగర్, మంచాలకట్ట, మల్లేశ్వరం, ఎంగంపల్లి తాండ, కొండూరు ప్రాంత రైతులు వాగుల్లో చెరువుల్లో అమార్చుకున్న కరెంటు మోటార్లను తీగలను దుండగులు అపహరిస్తున్నారు. ఇలా చాలా సమస్యల వలన గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై రామన్ గౌడ్ గ్రామస్తులకు గ్రామాలలో సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని కెమెరాల వలన దొంగతనాలను నియంత్రించవచ్చని ఆయన గ్రామస్తులకు సూచించారు. దొంగతనాలకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించవచ్చని ఆయన గ్రామస్తులతో అన్నారు. సైబర్ నేరాలపై కూడా జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ బ్యాంకు ఖాతా వివరాలను, ఓటీపీల వివరాలను అడిగితే వారికి తెలియజేయకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని వారు గ్రామస్తులకు సూచించారు. ఎస్సై సూచనల మేరకు మాధవస్వామినగర్ గ్రామంలో గ్రామస్తులు గ్రామ నాయకులు విరాళాలు వేసుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కెమెరాల ద్వారా గ్రామంలో దొంగతనాలను కొంత మేరకు నియంత్రించామని వారు అంటున్నారు.

గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేస్తాం..



దొంగతనాలను నియంత్రించడానికి పెంట్లవెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలును గ్రామ స్తుల సహకారంతో ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే జటప్రోలు, మాధవ స్వామినగర్ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పర్చి కొంత మేరకు చోరీలను నియంత్రించాం. మిగతా గ్రామాల ప్రజలకు కూడా అవగాహన కల్పించి కెమెరాలను ఏర్పాటు చేసి మండలంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా కృషి చేస్తాం.

- రామన్ గౌడ్, పెంట్లవెల్లి మండల ఎస్సై

దొంగతనాలను చాలావరకు నియంత్రించాం..



గతంతో పోలిస్తే మాధవస్వామి నగర్ గ్రామంలో ప్రస్తుతం దొంగతనాలను చాలావరకు నియంత్రించాం. గతంలో పట్టపగలే దుండగులు ఇంట్లోకి చొరబడి దొంగతనాలకు పాల్పడేవారు. కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తర్వాత దొంగతనాలకు ఆనకట్ట వేసినట్టు అయింది.

- శ్రీకాంత్, మాధవస్వామి నగర్

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించండి

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ భూ సమస్యలను రానున్న పది రోజుల్లో పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ నూతన కలెక్టర్ బదావత్ సంతోష్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి ఆర్డీవోలు, తహసిల్దారులతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌ని జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. తను ప్రతి రోజు ధరణి దరఖాస్తుల పరిష్కారంపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. రోజువారిగా ధరణి ఫిర్యాదుల పరిష్కార వివరాలను తెలుసుకో నున్నట్లు తెలిపారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. రోజువారి ప్రగతిని సాధించి, మండలాల్లో పెండింగ్ ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. తహసిల్దార్లు నిబద్ధతతో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం తను ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. సంబంధిత మండలాల తహసిల్దార్లతో ఆర్డీవోలు రోజుగా పర్యవేక్షణ చేసి ధరణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా తమ మండలాల పరిధిలో ఉన్న మిల్లులను తాసిల్దార్లు సందర్శించి, ఆయా మిల్లులకు కేటాయించిన వరిధాన్యం వివరాలతో పాటు ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టాక్ ఎంత ఉంది ఇప్పటివరకు సీఎంఆర్‌కు అందించిన రోజువారి బియ్యం వివరాలను తనకు తెలియజేయాలని తహసిల్దారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు మండలాల వారిగా తహసిల్దార్లను పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు నాగరాజ్, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు జాకీర్ అలీ, శ్రీనివాసులు, కార్తీక్ కుమార్, ఈడియం నరేష్, ధరణి సిబ్బంది పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధి అనేది జన్యుపరమైన రుగ్మత

- **అడిషనల్ కలెక్టర్ సీతారామరావు**

నవతెలంగాణ-కందనూలు

వరల్డ్ సికెల్ సెల్ అనీమియా అవేర్నెస్ డే సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అవేర్నెస్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ సికెల్ సెల్ అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీని ద్వారా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాల కొరత ఏర్పడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషి చేస్తున్నాయి. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం, నిర్మల్ కుమ్రంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, ములుగు, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి మొదలగు 14 జిల్లాలలో సికిల్ సెల్ ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం కొనసాగుతున్నాయి. ఆదివాసీ సముదాయాలకు చెందిన ప్రజల జీవితాలకు భద్రత కల్పించి సికిల్ సెల్ అనీమియా నుండి విముక్తితో పాటు ఈ వ్యాధి బారిపడిన 2.5 లక్షల మంది పిల్లలు, కుటుంబాల జీవితాలను రక్షించాలని సంకల్పించారు. సికిల్ సెల్ వ్యాధి, ముఖ్యంగా గిరిజన జనాభాలో ఎదురవుతున్న ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం ఈ మిషన్ ముఖ్య లక్ష్యం. ప్రజారోగ్య సమస్యగా ఉన్న ఈ సికిల్ సెల్ వ్యాధిని 2047 నాటికి పూర్తిగా తొలగించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సికిల్ సేల్ అనీమియా స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్, ఐటిడిఏ పి.ఓ .కమలాకర్, డిప్యూటి డి.ఎమ్. ఎచ్ ఓ. డా. వెంకట్ దాస్ గారు, ప్రోగ్రామ్ అధికారులు డా.ప్రదీప్, డా.కృష్ణ మోహన్, డా. నారాయణ స్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు, కేశవులు పాఠశాల హెడ్ మాస్టర్ లత తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పంచాలి


- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్**

నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట నియోజకవర్గంలోని ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదలకు నివాసం ఉండడానికి గూడు కరువైతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలో పేదల ఇళ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేశామని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) పోరాటం ద్వారా వచ్చిన ఇళ్ల స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి కొందరికి మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. మిగతా భూమిని ప్లాట్లుగా చేసి ఇళ్లస్థలం లేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. దేశంలో పార్లమెంటు ఎన్నికలు మొన్ననే జరిగాయని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి తిరిగి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నదన్నారు. చేసిన అభివృద్ధి పనిని చెప్పుకోలేక మత వైశాల్యాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీకి ప్రజలు తగిన స్థాయిలో బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని లేనిచో రాబోయే కాలంలో ప్రజల పక్షాన రాష్ట్రంలో ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. కులం, మతం మతోన్మాదం క్లాసును క్లాస్ టీచర్ కె.వెంకటేశ్వర్ బోధించారు. దేశంలో మతాల పేరుతో ఆధిపత్యం ధోని కొనసాగుతుందని అది దేశ ప్రజలకు ప్రమాదంగా మారుతుందని వాటిని ప్రజలు గమనించాలన్నారు. ఈ దేశంలో అసమానతలు లేకుండా ఉండాలంటే కమ్యూనిస్టులు రాజ్యాధికారంలోకి వస్తే తప్ప మారదన్నారు. సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం చేస్తూ ముందుగా సీపీఐ(ఎం) జెండాను చిన్న అంజనేయ ఎగరవేశారు. అనంతరం అమర వీరులకు నివాళ్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. శిక్షణ తరగతులకు అధ్యక్షతగా శంకర్ నాయక్ వ్యవహరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేష్, నాగరాజు, వెంకటయ్య, చంద్రయ్య, మధు, బాలు, సైదమ్మ, రజిత, పార్వతి, వెంకటయ్య, కృష్ణ, శివకుమార్, స్వామి, లక్ష్మయ్య, కృష్ణయ్య, పార్టీ శాఖ కార్యదర్శులు, సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వంగూరు

కాంగ్రెస్ అగ్ర నేత పోరటయోధుడు రాహుల్ గాంధీ అని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ దగ్గర మండల అధ్యక్షుడు పండిత్ రావు ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి పండ్లు పంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీఎస్.రెడ్డి హాజరై వారు ప్రసంగించారు. ఉద్యమ నాయకుడు రానున్న రోజుల్లో ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్, తిరుమలేష్, జనార్ధన్, వెంకట్ రెడ్డి, గఫూర్, కృష్ణ, రాజు, శివ, పర్వతాలు, మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ : ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పేరుతో ప్రత్యేకంగా తయారుచేసిన కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, పుల్లయ్య, ఎర్ర శీను ముదిరాజ్, తక్కెళ్లపల్లి శేఖర్, శ్రీనివాస్ యాదవ్, నాగేష్ గౌడ్, హమీద్, ముదిగొండ రమేష్, మల్లేష్ ముదిరాజ్, పంతుల నాయక్, లాలూ నాయక్, నాయకులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీనీ కలసిన వంశీచంద్ రెడ్డి..

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏఐసీసీ నాయకులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి కలిశారు. ఈ సంద ర్భంగా పుష్ప గుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధానిగా దేశానికి సేవలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.



నులిపురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ- తెలకపల్లి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బొపల్లి ఆలేరు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఏఎన్ఎం నిరంజనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నుంచి 19 ఏండ్ల లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాభ్యాస సమయంలో శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు, ఎలికా పాములు తయారైతాయని, వాటిని నివారణకు ఆల్బెండజోలు మాత్ర విశేషంగా పని చేస్తుందన్నారు. శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక, శారీరక పెరుగుదల, చురుకుదనం మందగిస్తాయని, పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజల్ మాత్రలు ఉచితంగా వేస్తామన్నారు. విద్యార్థులు ఈనెల 20న హాజరు కాకుంటే తిరిగి 27న మాత్రలు అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి, సత్యం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలయ్య, మణికంఠ, కవిత, రవి, బొప్పెల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీల్, తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు సునిత, సంతోష పాల్గొన్నారు.

విద్యా, హోం మంత్రిత్వ శాఖలకు మంత్రులను కేటాయించాలి

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్**



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు కావస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అందించకపోవడం పట్ల విద్యను పేద, బీద విద్యార్థులకు విద్యను అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైనది, రాష్ట్రంలో మైనర్ బాలిక అయిన ఆరేళ్ల చిన్నారిపైన అభం శుభం తెలియని బాలికపై దిశ చట్టం ఏర్పడిన తర్వాత కూడా అగంతకులు అత్యాచారం చేయడం పట్ల రాష్ట్రంలో హోం మంత్రిత్వ శాఖ మాత్యులు లేకపోవడంతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫ్లమైందని ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్, నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ బుధవారం సంయుక్తంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల లు ప్రారంభమై గత వారం రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు, మైనర్ బాలికలకు రక్షణ లేకుండా ఆరోపించారు. ఇటీవల ఆరేళ్ల బాలిక పైన ఒక ఆగంతకుడు క్రూర మృగండ్ల మారి అత్యాచారం చేయడంతో చనిపోయినది. చనిపోయిన మృతదేహంను కాలువలో పడేసిన సంఘటన పట్ల పోలీసులు ఆ క్రూర మృగంపై కఠిన చర్యలు తీసుకొని ఉరిశిక్ష పడునట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సంఘం నిరంజన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్ర శ్రీనివాసులు, సుధాకర్ గౌడ్, గంగోజి, తిరుపతయ్య రాము,నరేష్, కుమార్, ఈశ్వర్, గౌతమ్, కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన ఇటీవల చనిపోయిన మెకానిక్ పాండు కుటుంబానికి వెల్దండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బస్సమోని శ్రీనివాసులు, నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారికి కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్, మట్ట నాగేష్ గౌడ్, కొయ్యాల పుల్లయ్య, మైనారిటీ హమీద్, ముదిగొండ రమేష్, బాదేపల్లి మల్లయ్య, బడుక రామకృష్ణ, జంగిలి కొండల్, వేంకట్ సాగర్, బస్సమోని సురేష్, మావిళ్ళ పారేశ్, మరేపల్లి శ్రీను, మసుల బాలరాజు, అన్నేపు ప్రశాంత్, సాకలి రాజు, బొక్కల శేఖర్, గంటల శ్రీకాంత్, నవీన్ రెడ్డి, మాడుగుల రమేష్, శ్రీకాంత్, ఈదులపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తువులు పంపిణీ

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం ద్వారా వచ్చిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సుగుణ విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ, లావణ్య, వాసుదేవ్, లక్ష్మి, సుహాసిని, హరిత తదితరులు ఉన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యూపీ ఎస్ సీ - 2025 సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్ పరీక్షల శిక్షణ కొరకు అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. శ్వేతా ప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి జూలై 10వ తేదీ వరకు tsstudycircle.co.in. com వెబ్ సైట్ ద్వారా డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించకుండా ఉన్న అభ్యర్థులకు టీజీస్సీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ లో 10 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక ప్రవేశ పరీక్ష జూలై, 21న ఎస్సీ స్టడీ సర్కిల్ బంజారాహిల్స్, నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష ద్వారా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు 040-23546552, 8121626423 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు (నీటిపారుదల శాఖ)లో పనిచేస్తున్న వర్క్‌చార్జుడు ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం వర్క్ చార్జ్‌డు ఎంప్లాయిస్ యూనియన్ కార్యాల యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈడుగోనిపల్లి వెంకట రాములు, కోశాధి కారిగా రేవులపల్లి డీ.కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా పీ. వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా బీ వెంకటేష్, వీ. రామకృష్ణ, ఎండీ మున్వర్, చెన్నమ్మ, పీ.నర్సింహులు, కార్యదర్శులుగా బోయ సవారన్న, చంద్రాయుడు, బీ.నల్లయ్య, అయ్యన్న, ప్రభాకర్, లక్ష్మన్న, గట్టయ్య, కార్యవర్గ సభ్యులుగా బీ.అనిత, చాకలి తాయమ్మ, తెలుగు తా యమ్మ, ముని స్వామి, రంగన్న, మహాదేవప్ప, కృష్ణయ్య, ఖలీల్, సరస్వతమ్మ సీ నర్సిం హులు ఎన్నికయ్యారు.

నేటినుంచి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

- కలెక్టర్ బీ ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆరోగ్యవంతమైన సమాజం కోసం విద్యార్థులకు ఈ నెల 20న (గురువారం) నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండోజోల్ వేయించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై సంబంధిత అధికా రులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు ఒక లక్ష 53 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీన మిస్సయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భాధ్యతగా ఆల్బెం డజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. అంగ న్వాడీలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో విజయవంతం నిర్వహించాలని సూచించారు. వానా కాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని మున్సిపా లిటీలు, గ్రామ పంచాయతీలలో తక్షణ చర్యలు చేపట్టా లన్నారు. ప్రతిరోజు గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి వర్షపు నీరు గుంతలలో నిలవకుండా చూడాలన్నారు. ప్రతి రోజు మురికి కాల్వలను శుభ్రం చేసి దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి అరికట్టాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరి నేషన్ చేయాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచి ంచారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికా రులతో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలనకు సంబం ధించిన వాల్‌పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యా ధికారి శశికళ, ఉప వైద్యాధికారి సిద్ధప్ప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి, డీఆర్డీఓ నర్సింగ్ రావు, డీపీఓ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్, షెడ్యూల్డ్ కులాలు బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, అలంపూర్, అయిజా మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ



నవ తెలంగాణ - నారాయణపేట

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి డిప్యూటీ డీఎం హెచ్ఓ డా. శైలజ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పాత బస్టాండ్, వీర సావర్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్వో మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలలోపు చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండజోల్ వేయాలని అన్నారు. చిన్న పిల్లలకు నీటిలో కరిగించి తాగించాలని తెలిపారు. జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు పిల్లల సంఖ్య 1,50,000 ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తప్పకుండా అల్బెండా జోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిరాం, డాక్టర్ బాలాజీ, పిఓ, టిబి, లెప్రసీ డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ గోవిందరాజు, ఎంపీహెచ్ఈఓ అశోక్ కుమార్, బిక్షపతి డిపిఓ డాక్టర్ నరసింహారావు సగరి యుపిహెచ్సి, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి..



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల : జిల్లాలోని కస్తూరీబా గాంధీ గురుకుల పాఠశాలలో (కేజీబీవీ)ల్లోను వివిధ సంక్షేమ హాస్టల్లో సీట్లు పెంచాలని కోరుతూ ఎంపీపీ జే. విజయ్‌కుమార్ బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బాలికలకు సీట్లు దొరకక మళ్లీ పొలం బాట పట్టి వ్యవసాయ పనులు చేయడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి కేజీబీవీ పాఠశాలను ప్రభుత్వం 40 మందికి మాత్రమే అన్ని సదుపాయాలు కల్పిస్తుండగా ఈ ఏడాది విద్యా సంవత్సరంలో దాదాపు 55 మంది వరకు అడ్మిషన్లు పొందుతున్నా కానీ వారికి ఎలాంటి ఫుడ్ సదుపాయం పడుకో వడానికి ఇబ్బందికరంగా మారుతున్నదని తెలిపారు. దీంతో కేవలం 40 మంది వరకే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. అమలు చేయడంతో సీట్లు దొరకక బాలికలు వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కనీసం మండ లానికి రెండు కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభు త్వం ఒకవైపు బాలిక విద్యకు పెద్దపీట వేశామని చెప్తూనే సీట్లు దొరకక పోవడంతో ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలేనని ప్రజలు చర్చించు కుంటు న్నారని పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో బాలి కలు విద్యపై ఇప్పుడిప్పుడే ఆసక్తి కనబరుస్తున్నా ప్రభుత్వం మాత్రం సీట్లు పెంచక పోవడంతో అనేకమంది విద్యార్థినీలు నిరుత్సాహానికి గురవుతు న్నారని, ఇప్పటికే గట్టు కేజీబీవీ పాఠశాలలో 135 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నా యని కలెక్టర్ స్పందించి జిల్లాలో వివిధ కేజీబీబీల్లోను వివిధ సంక్షేమ హాస్టల్లో సీట్లు పెంచాలని, అదేవిధంగా గట్టు కేజీబీబీలో అద నపు సెక్షన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు.

మిషన్ భగీరథ కార్మికులకు..
జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం



మక్తల్ : మిషన్ భగీరథ కార్మికులకు.. జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం కోరారు. బుధవారం మక్తల్ పట్టణం మిషన్ భగీరథ కార్మికుల జిల్లా కమిటీ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 20,000 మంది మిషన్ భగీరథ కార్మికులుగా పనిచే స్తున్నారని పేర్కొన్నారు.అనునిత్యం ప్రతిరోజు మూడు షిఫ్టులలో కార్మికులు పనిచే స్తారన్నారు. కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. ప్రతిరోజూ గ్రామాలకు తాగునీరు ఇస్తున్న లైన్‌మన్ లకు ప్ర యాణ చార్జీలు ఇవ్వాలని, అందరికీ, పీఫ్, ఈఎస్ఐలను అమలు చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు జీవో 60 ప్రకారం నెలకు రూ. 26,000 వేతనం చెల్లించాలని కోరినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిరణ్ ఏ.జీ, భుట్టో ,రాము మిషన్ భగీరథ కార్మిక సంఘం అధ్యక్షులు ఆంజనేయులు , కార్యదర్శులు, నరసింహ రెడ్డి , మహేష్, శ్రీను, మునీర్ పాషా, కాసీం, తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. జులై ఒకటో తేదీ నుంచి కొత్త చట్టాల అమలులో భాగంగా డీసీఆర్బీ డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులకు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డీ.ఎస్.పీ మహేష్, నారాయణపేట సీఐ శివశం కర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు.. కొత్త చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం 2023 ఈ నూతన చట్టాలపై పూర్తిగా అవ గాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమని అ న్నారు. కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. నూతన చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి, నేరస్తులకు శిక్షలు వేయించగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

అఘాయిత్యాలను నిరోధించేందుకు కృషి చేయాలి

- షీ టీం ఇన్‌చార్జీ ఏఎస్ఐ శ్రీదేవి



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ మహిళలు, చిన్న పిల్లలపై జరు గుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు కృషి చేయాలని షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ శ్రీదేవి పేర్కొ న్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జెడ్పీ హెచ్ఎస్ బాలుర, ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలు, ర్యాగింగ్, ఈవ్ టీ జింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, బాల్య వివా హాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడప రాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడపరాదని, రష్ డ్రైవింగ్ చేయరాదని వారికి సూచించారు. యువకులు సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచిం చారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తు న్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చునని సూచించారు . మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా మని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు ,ఇతర శాఖల యంత్రా ంగం సేవలు పొం దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు షీ టీమ్ పోలీసులు శ్రీ దేవి, బల్ రాజ్, స, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




నవ తెలంగాణ - నారాయణపేట

కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను మాజీ డీసీసీ అధ్యక్షులు కే. శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (సివిఆర్ భవన్)లో ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర , భారత్ న్యాయ్ యాత్ర ద్వారా దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశంలోని అన్ని రాష్టాలలో పాద యాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్న ప్రజా నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ద్వారా అండగా ఉంటూ వస్తున్న రాహుల్ గాంధీకి దేశ ప్రధాని అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎండీ సలీం, బ్లాక్ మండల అధ్యక్షులు జీ.సుధాకర్, శివారెడ్డి, నరహరి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు కోట్ల రవీందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్,ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు వింజమూరు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, దొడ్డి కథలప్ప ముదిరాజ్ (కార్తీక్), నాయకులు కోణంగేరి హన్మంతు, బోయ రమేష్, బోయ శరణప్ప, సరాఫ్ నాగరాజ్, గందే చంద్రకాంత్, మహిమూద్ ఖురేషి, యూసఫ్ తాజ్, హస్నోద్దీన్, ఎరుకలి వెంకటయ్య, పళ్ళ అనిల్, రవికిరణ్, మైనొద్దీన్, దామరగిద్ద మాజీ సర్పంచ్ చరణ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు అలెనుర్ వినోద్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బుధవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు అలుపెరగకుండా పాదయాత్ర చేసిన ధైర్య శీలి అ న్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, అభిమాన నాయ కులు, ప్రజా నేత రాహుల్ గాంధీకి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరుడు గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వీరాభిమాని ఒబ్లేష్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మా నించి శుభాకంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ లీకేజీపై.. సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్



నవతెలంగాణ - నారాయణపేట

నీట్ లీకేజీ పై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అ న్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్య నారా యణ చౌరస్తాలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చ శారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎంబీబీఎస్, ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్‌లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబం ధించి దేశవ్యాప్తంగా విద్యా ర్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అను మానాలకు దేశ ప్రధాని మోడీ స్పంది ంచక స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగు తున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించడం దారుణమన్నారు. నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థమవుతున్నదని అన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ఫలి తాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్ని కల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిస్తోం దన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్‌జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యా ర్థులకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రప్రభుత్వన్ని నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని ,కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లీకజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థులకు, దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వ ర్యంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలను కలుపు కొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి గౌస్, కోశాధికారి వెంకటేష్ ,పీడీ ఎస్‌యూ జిల్లా నాయ కులు ప్రసాద్, మహేష్ న వీన్, ప్రవీణ్, గణేష్, అనిల్, పవిత్ర, నవనీత, కవిత, సుజత, మౌనిక, నవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సెమినార్‌ను జయప్రదం చేయండి

- రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్

నారాయణపేట : నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చనున్న వానాకాలం పంటల సాగు ప్రణాళికపై జరిగే అవగాహన సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా పంటల సాగు ఎరువులు, విత్తనాలు యాంత్రీకరణ శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయంలో మెలుకువలు వంటి అంశాలపై జరుగు సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై పంటల సాగు సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు.

వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉట్కూరు పరిధిలో " జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. 20 జూన్ సంద ర్భంగా ఒకటి నుంచి 19 సంవ త్సరా ల్లోపు పిల్లలందరికీ " అల్బెండజోల్ మాత్రల" పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థు లచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊట్కూర్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భవానీ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు మణిమాల ఆరోగ్య కార్యకర్త కవిత, శైలజ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభ్యాస దీపిక పంపిణీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని జాజపురం గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అభ్యాస దీపిక భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, గణితము, సాంఘిక శాస్త్రము విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భారతి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో ఈ సంగ్రహత్మక అభ్యాస దీపికను రూపొందించడం జరిగిందని అన్నారు.ఈ అభ్యాస దీపికను భాసే త్తర విషయాల్లో ముఖ్య భావనాల యొక్క సమర్థవంతమైన అవగాహన సులభతరం చేయడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉపయో గపడు తుందని విద్యార్థులు స్వీయ అభ్యాసనం ద్వారా అన్ని ముఖ్యాంశాలను సుల భంగా అర్థం చేసుకోవడానికి ఈ అభ్యాస దీపిక సహాయపడుతుందని, విద్యార్థులు ఎక్కువ ఉత్తీర్ణులు కావడానికి ఉపయోగపడుతుందని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, విజయ్ కుమార్, మధుసూదన్ రావు, భాను ప్రకాష్, లక్ష్మణ్, శిరీష, సురేఖ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నవతెలంగాణ - మాగనూర్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. బుధవారం మాగనూరు మం డల తహశీల్దార్‌కి వినతిపత్రం అంద జేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, జిల్లా నాయకులు పుంజనూరు అంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం , విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని, బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర మం తటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్.రు 500 /-లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టిందని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైయినా గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10.000/-ల వేతనం అమలు చేయా లని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా చేస్తామని హెచ్చ రించారు. 24 న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు బాబు, మంగమ్మ, స్వర్ణలత, నర్మదా, ఉమాదేవి, గంగమ్మ, శాంతమ్మ, తోహెర, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళి

గట్టు : మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయ కులు మేస్త్రి తిమ్మప్ప తల్లి బుడ్డమ్మ మరణించారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, ఎంపీటీసీ ఆనంద్ గౌడు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.